అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 02 మార్చి 2025 పేజీలు : 04

సూపర్ సిక్స్ అమలు చేసి తీరుతాం

- జనాలను మోసగించిన జగన్ - బడ్జెట్లో రైతులకు, బీసీలకు పెద్ద పీట
- మాగే చెరువు నాకు మెట్టినిల్లు
- రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మాత్యులు

మాగే చెరువు సభలో మంత్రి సవిత మాట్లాడుతున్న దృశ్యం

సోమందేపల్లి మార్చ్ 1 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసి తీరుతామని, దీనిలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమందేపల్లి మండల పరిధిలోని మాగే చెరువు పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ, పెన్షన్లపంపిణీ ప్రారంభించారు. అన్నదాత పథకాన్ని జూన్ లోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం సోమందేపల్లి మండలం లోని మాగెచెరువులో ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, రూ. 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించిన అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు మాగే చెరువు సర్పంచ్ నరసింహులు అధ్యక్షత వహించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని తు.చ. తప్పకుండా అమలు చేస్తామని స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు. వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం పథకం కింద స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు అందజేస్తామన్నారు. ఇంట్లో

సిసి రోడు ప్రారంభిస్తున్న మంత్రి సవిత

ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ ఆ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైఎస్ జగన్ లా తమ నాయకుడు మాట తప్పే మనిషి కాదన్నారు. అమ్మఒడి పేరుతో స్కూల్ కు వెళ్లే విద్యార్థులందరికీ సాయమందిస్తామని చెప్పి తల్లులను మోసం చేశాడని విమర్శించారు. త్వరలో నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు ఆర్థిక సాయం అందిస్తామని, కొత్తగా ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టనున్నామని తెలిపారు. త్వరలో నిరుద్యోగ యువతకు ఆటోలు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వాటితో పాటు డెయిరీ, ఇతర యూనిట్లు కూడా నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. సోమందేపల్లిలో టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, మహిళలంతా పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు. పేర్లు నమోదు చేసుకున్నవారందరికీ కుట్టు

మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు.శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతులకు, బీసీలకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమను రతనాల సీమగా మార్చాలని రేయింబవళ్లు కృషి

మిగతా 3 లో...

అనంతపురంలో ఘనంగా ఎస్‌సిటి, ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్

- ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

రాష్ట్ర హోంశాఖామంత్రి అనితకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న డిఐజి, డిజిపికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న డిఐజి, గౌరవందనం స్వీకరిస్తున్న హోంమంత్రి, డిజిపిలు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త

అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్‌సిటి, ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా ముఖ్యఅతిథులుగా పాల్గొని ఎస్‌సిటి, ఎస్ఐలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంశాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్‌కుమార్‌గుప్తా, సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోందని నిరంతరం మెరుగైన సేవలను అందించడంలో పోలీసుశాఖ కృషి ఎనలేనిదని, అందుకు ముందుగా డిజిపి, పోలీసుశాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అంతటి గొప్ప శాఖకు నేను హోంమంత్రిగా వున్నందుకు గర్వపడుతూ ఇంతటి అద్భుతమమైన అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి మరోసారి హోంశాఖామంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు. శనివారం 394 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్‌కు హాజరైనందుకు చాలా సంతోషంగా వుందన్నారు. విజయవంతగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్ ఇన్‌స్పెక్టర్లకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. పోలీసు ఉద్యోగం మిగిలిన ఉద్యోగాల వంటిది కాదని ఇందులో మీరు 24 గంటలు వారానికి 7 రోజులు విధుల్లో వుంటారని మీకు కావాల్సిన గుణాలు, నిజాయతీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధి పట్ల విబద్ధత, గౌరవప్రసదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థితిరంగా వుంచి శాంతిభద్రలను కాపాడే కీలక బాధ్యతలు కలిగి వుంటారని ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర వంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుందన్నారు. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసిన వారవుతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ ఉద్యోగం మీరు అహర్నిశలు ఎంతో శ్రమించి పగలు రేయి కష్టపడి సాధించారని, ఈ డ్యూటీని నిజాయితీగా సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటున ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలని నూతనంగా సబ్ ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న మీలో 97 మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్లు వుండడం సంతోషంగా వుందన్నారు. మరి ఈ క్రమంలో రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలపై దాడులకు తెగపడుతున్న సంఘటనలు చూస్తున్నామని మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపై వుందన్నారు. నేడు ఎంతగానో మారుతోందని అంతే వేగంగా నేరాలు కూడా సరికొత్త దారుల్లో ఊహకందని రీతుల్లో ప్రజలను కబళిస్తున్నాయని అందుకు ఢీటుగా మన ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు నిరంతరంన అందుబాటులో వుంటూ అత్యుత్తమ సేవలు అందిస్తుందన్నారు. నేర రహిత సమాజస్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తోందని ఇందులో రాజీ ప్రసక్తే లేదని నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సిన గురుతర బాధ్యత ప్రధానంగా పోలీసుశాఖపై వుందన్నారు. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు మెరుగుపడుతుండాలని, దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడి సైబర్ నేరాలు అరికట్టేలా కృషి చేయాల న్నారు. రాష్ట్రంలో ఒక ప్రధాన సమస్య గంజాయి అయిన గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకరావాలన్నారు. గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి మన రాష్ట్రమును పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోలీసు వ్యవస్థలో సిబ్బంది కొరతను దృష్టిలో వుంచుకుని న్యాయపరమైన సమస్యల వల్ల ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.

బాధ్యతలు చేపట్టి కవాతు చేస్తున్న ఎస్ఐలు

పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిలోని సిబ్బందికి సకాలంలో పదోన్నతులు ఇవ్వడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని నింపి ఆత్మ విశ్వాసంతో పనిచేసే వాతావరణాన్ని కల్పించి పోలీసు వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా బ్యాంకు ఖాతాల ద్వారా పోలీసు సిబ్బందికి ఉచిత ప్రమాద బీమా కోటి రూపాయలు, హోంగార్డులకు 30 లక్షలు, మానిటరీ ప్రయోజనం కల్పించారు. పోలీసు సిబ్బంది వాటి కుటుంబసభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది అందరూ ఇదే లక్ష్యంతో పనిచేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. పోలీసు శాఖకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలు సమాజంలోని మార్పులకు అనుగుణంగా మార్చబడ్డాయని ఈ చట్టాలు ప్రజలకు న్యాయాన్ని అందించడంలో ప్రజల భద్రతను పెంచడంలో చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రయోజనకరంగా వున్నాయన్నారు. పోలీసు సంక్షేమంలో

మిగతా 4 లో...

ఎస్ఆర్ శంకర్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటులో అక్రమాలు?

- ఉమ్మడి అనంతపురం జిల్లాకు పది సెంటర్లు మంజూరు
- ఐదు సెంటర్లు ఏర్పాటుకు మొత్తం రూ.3లక్షల 49 వేలు మాత్రమే బిల్లులు
- మరొక ఐదు సెంటర్లు ఏర్పాటుకు మొత్తం రూ.6,97,257లు బిల్లులు పెట్టడంతో అనుమానం
- ఆ ఐదు సెంటర్ల బిల్లులపై విచారణ చేసిన తర్వాతనే బిల్లులు మంజూరు చేయాలని డీడీ నిర్ణయం

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

పేద బీసీ విద్యార్థులు బాగా చదువుకోవాలనే చాలా మంచి ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాట్లులో కొందరు వార్డెన్లు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సామాగ్రిని తక్కువకు కొనుగోలు చేసి బిల్లులు ఎక్కువ రాయించుకొని ఆ బిల్లులతో అక్రమాలకు పాల్పడేందుకు ప్రయత్నాలు చేశారు. ఆ బిల్లులపై జిల్లా ఉన్నతాధికారికి అనుమానాలు రావడంతో విచారణ చేయించిన తర్వాతనే బిల్లులు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్

ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లాలో పది ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి బీసీ సంక్షేమశాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు అడగంతో సంబంధిత ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లు కలిసి ,డీబీసీడబ్ల్యూవో, డీడీ ద్వారా ప్రతిపాదనలు పంపించారు. అందులో అనంతపురం బీసీ గర్ల్స్ హాస్టల్‌కు రూ.67,300లు, ఎంబిపల్లి బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.62 వేలు, వజ్రకరూర్ బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.67,300లు, కళ్యాణదుర్గం గర్ల్స్ హాస్టల్‌కు రూ.68,800లు, శింగనమల బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.83,200లు ఖర్చు అవుతాయని ప్రతిపాదనలు పంపించడంతో ఆ ప్రతిపాదనల ఆధారంగానే ఉన్నతాధికారులు నిధులు మంజూరు చేశారు. ఇటీవల ఆ ఐదు సెంటర్లను ఓపెన్ చేసి బిల్లులు పెట్టడంతో అందులో అనంతపురం సెంటర్‌కు మినహా మిగిలిన నాలుగు సెంటర్లకు బిల్లులు కూడా మంజూరు చేశారు. అంతే కాకుండా మరొక ఐదు ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి వాటిని కూడా ఓపెన్ చేయించి అందుకు సంబంధించిన బిల్లులను సంబంధిత వార్డెన్లు ఏబీసీడబ్ల్యూవోల ద్వారా అనంతపురం జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయానికి పంపించారు. అందులో కనగానవల్లి బీసీ హాస్టల్‌కు రూ.1,19,970లు, హిందూపురం గర్ల్స్ హాస్టల్‌కు రూ.1,40,725లు, కదిరి బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.1,86,131లు, ఎన్.పి.కుంట బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.1,45,055లు, మోరబాగుల బీసీ బాయ్స్ హాస్టల్‌కు రూ.1,05,376లు ఖర్చు చేసినట్లు వార్డెన్లు ఏమీసీడబ్ల్యూవోల ద్వారా పంపించిన బిల్లులను డీడీ చూసి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. .ఐదు సెంటర్లలో ఒక్కొక్క సెంటర్‌ను దాదాపు రూ.80 వేలు లోపే ఖర్చు చేసి బిల్లు పెట్టినారు. అక్కడ ఏర్పాటు చేసిన సెంటర్లను ఒకే విధంగా ఏర్పాటు చేయడానికి రూ.80 వేలు లోపు మాత్రమే ఖర్చు అవుతోంది. కానీ ఒక్కొక్కరు రూ.లక్ష,20 వేలు నుండి రూ.లక్ష 80 వేలు ఖర్చు చేసినట్లు బిల్లులు

మిగతా 3 లో...

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 140

- రెండు హామీల అమలుపైనే కూటమి ప్రచారం - నాడు ఉన్న రైతులలో భరోసా.. నేడు నీరుగారుస్తున్నారు
- రాయలసీమ నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్య వైఖరి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతోపాటు అన్ని వర్గాలకు 140కిపైగా హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల పై మాత్రమే దృష్టి పెట్టారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. అదికారంలోకి వచ్చిన 9 నెలలో కాలంలోనే కరెంటు చార్జీలు, రిజిస్ట్రేషన్‌చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌ను చంద్రబాబు సర్కార్ ప్రవేశ పెట్టినా హామీల అమలుపై మోసపూరితంగా ఉన్నాయన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో అమ్మఒడి అందిస్తుంటే అధికారంలోకి రాగానే తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు బడికి వెళ్లినా అందరికీ రూ.15 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చి నేడు అరకొరగా నిధులు కేటాయించి కోతలు విధించే ప్రయత్నానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఇస్తామన్న సాయాన్ని సైతం రైతుల సంఖ్య తగ్గించే ప్రయత్నం కనిపిస్తోందన్నారు. అదే విధంగా గతంలో వైసిపి పాలనలో 66లక్షల పెన్షన్లు ఎన్నికల ముందు వరకు అందిస్తే నేడు 63.7 లోల మందికే అందిస్తూ దాదాపు 2.3 లక్షక్షల పెన్షన్ల కోత విధిస్తున్నారని, నిన్నటి బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే అందులో మరింత కోత విధించే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. చేయూత బదులు 50 ఏళ్లకే మహిళలకు పింఛన్లు ఇస్తామన్నారని, బడ్జెట్‌లో వాటి ప్రస్తావన ఏమైందని ఆయన ప్రశ్నించారు. వైసిపి పాలనలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి విత్తనం నుంచి అమ్మకం వరకు వ్యవస్థలను బలోపేతం చేసి ధరల స్థిరీకరణ నిధికి 3వేల 500 కోట్లు కేటాయించారన్నారు. నేడు బడ్జెట్‌లో రూ.300 కోట్లు మాత్రమే కేటాయించడంతో నాడు రైతుల్లో ఉన్న భరోసా నేడు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సి, ఐఆర్ ప్రస్తావన తీసుకురాలేదని, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ బృతి కేటాయింపులే లేవని, అన్ని వర్గాలను మోసం చేసి చంద్రబాబును నమ్మితే మోసం గ్యారెంటీ అన్న నానుడిని నిజం చేశారన్నారు. అంతేకాకుండా గతంలో ప్రాతీయ బేదాలతో రాష్ట్రం విడిపోయిందని, ప్రస్తుతం ఇరిగేషన్ రంగానికి అరకొరగా నిధులు కేటాయించి రాయలసీమకు అన్యాయం చేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా ప్రాజెక్టును చేపట్టి 6,300 క్యూసెక్కుల నీటి కేటాయింపులు చేస్తే నేడు 3,700 క్యూసెక్కులకు తగ్గించి సాగునీటి రంగంపై నిర్లక్ష్యం కనపరుస్తున్నారన్నారు. రాయలసీమ నుంచి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రులు ఉన్నారని, పయ్యావుల కేశవ్‌కు జిల్లా సాగు నీటి రంగంపై అవగాహన ఉందని, హంద్రీనీవా సామర్థ్యాన్ని 10వేల నుంచి 12 వేల క్యూసెక్కులకు పెంచితే రాయలసీమకు మేలు చేసిన వారు అవుతారన్నారు. అంతేకాకుండా ఎన్నికల ముందు చెప్పిన హామీ మేరకు సంపద సృష్టించి హామీలు అమలు చేసి లక్ష కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపొద్దని సీఎం చంద్రబాబునాయుడుకు, కూటమి నేతలకు ఆయన సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలకు కోతలు పెట్టి కోతల ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. చంద్రబాబునాయుడుని, లోకేష్‌ను పొగుడుతూ వైఎస్.జగన్‌ను విమర్శించేందుకు చూపుతున్న శ్రద్ధ నిధుల సాధనలో, రాయలసీమ ప్రజా ప్రతినిధులు చూపిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నాగన్న, అనుబంధ సంఘాల జిల్లా నగరాధ్యక్షులు సైఫుల్లా బేగ్, నరసింహులు, కేశవరెడ్డి, పసులూరు ఓబులేసు, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోగులపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి బడ్జెట్..నవ శకానికి నాంది పలుకుతోంది

-గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనుకబడింది
-బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు వ్యవసాయం, విద్య, వైద్యంకు పెద్దపీట
-జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్

గోరంట్ల, మార్చి 1 ప్రభాతవార్త



జిఎం శేఖర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ చాలా బాగుందని పేద మధ్య తరగతి ప్రజలకు విద్యార్థులకు, రైతులకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారని పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రెవెన్యూ, వ్యవసాయం అంచనా 2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా 40,635 కోట్లు, రెవెన్యూ లోటు 33,185 కోట్లు, ద్రవ్యలోటు 79,926 కోట్లు, ఎస్‌సిల సంక్షేమానికి 20,281 కోట్లు, ఎస్‌టిల సంక్షేమానికి 8,159 కోట్లు, బిసిల సంక్షేమానికి 47,456 కోట్లు, అల్ప సంఖ్యాక వర్గాల కోసం 5,434 కోట్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు 1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు 31,805 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు 2,506 కోట్లు, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి 19,264 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 18,847 కోట్లు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 13,862 కోట్లు, గృహ నిర్మాణశాఖకు 6,318 కోట్లు, జలవనరులశాఖకు 18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 3,156 కోట్లు, ఇంధనశాఖకు 13,600 కోట్లు, ఆర్‌అండ్‌బికి 8,785 కోట్లు, యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు 469 కోట్లు, గృహమంత్రిత్వ శాఖకు 8,570 కోట్లు, తెలుగుభాష అభివృద్ధి, ప్రచారం కోసం 10 కోట్లు, మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయం 2.0 కార్యక్రమానికి 10 కోట్లు, అన్నదాత సుఖీభవ కోసం 6,300 కోట్లు, పోలవరం కోసం 6,705 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం 2,800 కోట్లు, అనుబంధ రంగాలకు 13,487 కోట్లు, పౌరసరఫరాలశాఖకు 3,806 కోట్లు, తల్లికి వందనం కోసం 9,407 కోట్లు, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు, అర్‌టిజిఎస్‌కు 101 కోట్లు, దీపం 2.0 పథకానికి 2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు 450 కోట్లు స్వచ్ఛ ఆంధ్రకు 820 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి 3,486 కోట్లు, ఆదరణ పథకానికి 1000 కోట్లు కేటాయించారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి నేతృత్వంలో ఒక నవశకానికి నాంది పలుకుతోందన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని, ఈ రోజు ఆ లోటును భర్తీ చేసి రాబోయే 4 ఏళ్లల్లో ఆర్థికంగా కూడా రాష్ట్రం దేశంలోనే మిగిలిన అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా వుంటుందని ఆయన అభిప్రాయపడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావులకేశవ్‌లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రభుత్వం ప్రకటించిన అత్యంత కరువు మండలంలో
తాగునీటికి సాగునీటికి దుర్భర పరిస్థితి

నాడు గత అక్టోబర్ 2022 లో నీటితో జలకలతో తాడిమర్రి చెరువు

తాడిమర్రి మార్చి 1 (ప్రభాతవార్త)

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పట్టుదలతో గత 30 సంవత్సరాల లో ఎప్పుడూ నిండని తాడిమర్రి చెరువు తో పాటు మండలంలోని అన్ని చెరువులు పీఏబీఆర్ నీటితో పొంగిపొర్లి జలకల సంతరించుకున్నాయి. 2022, అక్టోబర్ నెలలో పూర్తిస్థాయిలో చెరువులు నిండడం వల్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులు తమ పొలాల్లో పలు రకాల పంటలు సాగు చేసి తమ కుటుంబాలను పోషించు కున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు తారుమరయ్యాయి. గత రెండు సంవత్సరాలుగా మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావంతో ప్రస్తుతం ఏ చెరువులోనూ చుక్కనీరు లేక వెలవెల బోతున్నాయి. భూగర్భ జలాలు పూర్తిగా అడగండిపోయి బోరు బావుల

దరఖాస్తు చేసుకున్న నెలకే రెండు పెన్షన్లు మంజూరు

బ్రహ్మసముద్రం మార్చి 1 ప్రభాతవార్త

పెన్షన్ల పంపిణీ చేస్తున్న కన్వీనర్ శ్రీరాములు

పేద ప్రజల పెన్షన్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టిన కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అర్హులైన లబ్దిదారులు పెన్షన్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి ఏ నెలకు ఆ నెల పెన్షన్ మంజురుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే బ్రహ్మసముద్రం మండలం పాలవేంకటాపురం గ్రామానికి చెందిన హరిజన లక్ష్మక్క, బోయ సాకమ్మకు వితంతు పెన్షన్ రెండు మంజూరయ్యాయి. ఈ పెన్షన్ ను శనివారం బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, రామమ్మోహన్ చౌదరి గ్రామ టిడిపి నాయకులు వారి ఇంటివద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త చనిపోయిన నెలకి పెన్షన్ అందించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు పెన్షన్ రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కంబదూరు నూతన ఎంపీడీవో గా గూడన్న

కంబదూరు,మార్చి 01, ప్రభాతవార్త

బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

కంబదూరు ఇన్చార్జి ఎంపీడీవోగా గూడన్నను నియమిస్తూ జిల్లా ఉన్నత అధికారులు గత కొద్ది రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు . గతంలో కంబదూరు ఇన్ ఛార్జ్ ఎంపిడిఓగా ఉన్న రామచంద్ర సెలవు మీద వెళ్లారు అతను వేరే ప్రాంతానికి బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో గూడన్న మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మీడియాకు వెల్లడించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేమకల్లు ఆంజనేయ స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు.

బొమ్మనహాల్, మార్చి 01ప్రభాతవార్త

బొమ్మనహాల్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామికి శనివారం పూజలు ఘనంగా జరిగాయి. నేమకల్లు ఆంజనేయ స్వామి వారికి శనివారం విశేష పూజా కార్యక్రమాలు పాల్గొనమాసము, శుక్లపక్షము, పాడ్యమి సందర్భంగా స్వామివారి విశేషంగా తెల్లవారుజామున 5:30 గంటలకు పంచామృత అభిషేకము , వెండి పూజ అలంకరణం, విశేష అలంకారము, కుంకుమ సింధూరంతో అర్చన మహా నైవేద్యము సాయంకాలం స్వామివారి పల్లకి సేవ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా నేమకల్లు ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ , అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు చంద్రగిరి పాలంలో సర్వే పూర్తి.

బొమ్మనహాల్, మార్చి 01ప్రభాత వార్త

మండలంలోని చంద్రగిరి గ్రామంలో సర్వే విషయంలో హత్యకు గురైన కృష్ణమూర్తి పొలంలో ఎన్నో ఏళ్లుగా సర్వే విషయంలో పెండింగ్లో ఉన్న భూమిని బహుజనసమాజపార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో పట్టువీడని విక్రమార్కుడిలా బహుజన సమాజ్ పార్టీ నాయకులంతా కలిసి ఈరోజు అనగా 01/03/2025 మధ్యాహ్నం సుమారు 2 గంటలపాటు పోలీసుల బందోబస్తు ఆధారంగా సర్వేను నిర్వహించడం జరిగింది. సహకరించిన గౌరవనీయ ముఖ్యంగా రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో మునివేల్ గారికి పోలీసు అధికారులకు సర్వే అధికారులకు బహుజన సమాజ్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు. ఈ కార్యక్రమం లో రాయదుర్గం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షులు, జయచంద్ర, కన్వీనర్ కృష్ణ, బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం ఎస్సై జ్యోతి

సామాన్య కుటుంబంలో పుట్టి యస్ఐ ఉద్యోగం సాధించిన సూగేపల్లి జ్యోతి.

బ్రహ్మ సముద్రం.మార్చ్ 1 ప్రభాతవార్త

కుటుంబ సభ్యులతో ఎస్సై జ్యోతి

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని సూగేపల్లి గ్రామము నందు సామాన్య కుటుంబంలో జన్మించిన జ్యోతి నేడూ యస్ఐ ఉద్యోగం సాధించి మండ లానికే గర్వకారణమైంది. వివరాలలోకి వెళితే బ్రహ్మ సముద్రము మండల సూగే పల్లి గ్రామము నకుచెందిన కురుభ వన్నారెడ్డి భూలక్ష్మి దంపతులకు జన్మించిన జ్యోతి 2024 బ్యాచ్ నందు యస్ ఐ ఉద్యోగం సాధించి నేడు అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో హోమ్ మంత్రి అనిత డి ఐ జి గార్ల సమక్షం లో ఔట్ పారెడ్ నిర్వహించారు.జ్యోతీయస్ ఐ గా ఉద్యోగం సాధించినందుకు సూగేపల్లి గ్రామం నందు తల్లి తండ్రులు బందువులు ఆనందాన్ని వ్యక్త పరిచారు

కణేకల్లుకు 5న కేదర పీఠం జగద్గురువు రాక

కణేకల్లు, మార్చి 01 ప్రభాతవార్త:

కేదర పీఠం జగద్గురువు ఫైల్ఫోటో

కేదర పీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ భీమ శంకర లింగ మహాస్వాములు మార్చి 5వ తేదీన కణేకల్లుకు విచ్చేస్తున్నట్లు వీరశైవ సంఘం సభ్యులు శరభన్న గౌడ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శరభన్నగౌడ్ మాట్లాడుతూ కణేకల్లు వీరశైవ సంక్షేమ సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు మార్చి 5వ తేదీన కణేకల్లుకు స్వామి వారు వస్తున్నారన్నారు. మార్చి 5వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు కణేకల్లుక్రాస్ నుండి శ్రీశ్రీశ్రీ భీమ శంకర లింగ మహా స్వాములను ఆహ్వానించి కణేకల్లుక్రాస్ నుండి కణేకల్లు పట్టణం వరకు బైక్ ర్యాలీతో పట్టణ ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి ప్రవచనాలు, ప్రసాద వినియోగం, దేవి అమ్మవారు ఆహ్వానం మేరకు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కణేకల్లు మండలంలో వీరశైవ సభ్యులు స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందాలని కోరారు.

పెన్షన్లు పంపిణీ చేసిన చైర్మన్

హిందూపురం టౌన్ మార్చి 01 ప్రభాతవార్త

పెన్షన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్

హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ శనివారం హిందూపురం మున్సిపాలిటీ ఆరవ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు అనంతరం ఆరవ వార్డు ధర్మపురం లో రోడ్లు, కాలువలు, పారిశుధ్యం, వీధిలైట్లు, నీటి సమస్యలపై స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అనంతరం నేతాజీ నగర్లో ఉన్న పెద్దకాలువను పరిశీలించి అక్రమ కట్టడాలు లేకుండా పకడ్బందీగా చర్యలుతీసుకోవాలని ప్లానింగ్సెక్రటరీలను ఆదేశించారు అదేవిధంగా పలువార్డుల్లో పర్యటించి స్థానికప్రజలు తెలిపిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలలో సదుపాయాలు కల్పించండి

హిందూపురం టౌన్ మార్చి 01 ప్రభాతవార్త

మాట్లాడుతున్న బాబావలి

ఇంటర్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు బాబావలి డిమాండ్ చేశారు శనివారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని, ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రాలలో మాస్ క్యాంపింగ్ లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ జరగాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు అన్ని ముందస్తుగానే ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

బిసి బాలుర వసతి గృహం తనిఖీ

డి.హీరేహాళ్, మార్చి 01 ప్రభాతవార్త:

బిసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బిసి బాలుర వసతి గృహంలో స్పెషల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎండి అస్లాం బాష ఆకస్మిక తనిఖీ చేసి నివేదికలు తయారు చేశారు. శనివారం ఆయన డిఈ సుధాకర్ నాయక్, మండల ప్రజా పరిషత్ పాలనాధికారి బలరాంరావుతో కలిసి డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంకు చేరుకొని వసతి గృహం గదులను, మరుగుదొడ్లు, స్నానపు గదులను తదితర వసతులను వసతి గృహం సిబ్బందిని విచారించి తెలుసుకున్నారు. వసతి గృహంను తనిఖీ చేసిన అనంతరం సేకరించిన వివరాలతోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వసతి గృహంలో ఉన్న అసౌకర్యాలు తదితర అంశాలపై నివేదికలు జిల్లా కలెక్టర్కు నివేదించనున్నట్లు ఎస్ఈ తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఈ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో అట్టహాసంగా స్పోర్ట్స్ డే వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చ్ 01 ప్రభాతవార్త:

క్రీడలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఏ.జి. యం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. తదనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ లీలావతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ హేమలత, పి ఈ టి ఆశోక్, హరి ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

మృతిని కుటుంబానికి తక్షణ సహాయం అందజేత

రాయదుర్గం, మార్చి 01 ప్రభాతవార్త:

ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని గ్యాస్గోడౌన్ ఏరియాలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన పూజారి విజయ్ మృతి చెందడం బాధాకరమని నిరుపేద కుటుంబం చెప్పిన వెంటనే వాల్మీకి బోయ నీరుగంటి శ్రీనివాస్ తక్షణమే స్పందించి రూ.5వేలు ఆ కుటుంబానికి వాల్మీకి బోయ సేవ ఆర్గనైజేషన్ తరుపున సహాయాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేద కుటుంబానికి పూజారి విజయ్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి బోయసేవా ఆర్గనైజేషన్ తరుపున తమవంతు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కొండాపురం శ్రీనివాసులు, కావలి రవి, నాగయ్య, తిప్పేస్వామి, పండ్ల వెంకటేవులు, గోవిందు, కలుగోడు వెంకటేశులు, బాలయ్య గారి వెంకటేశులు, నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని కోరుకుటున్నామన్నారు.

ఖబరస్థాన్కు స్థలం కేటాయింపుపై అభ్యంతరాలు స్వీకరణ

-మున్సిపల్ కమీషనర్ నయీమ్అహమ్మద్

గుంతకల్లు, మార్చి 1 ప్రభాతవార్త

పట్టణ శివారులోని ఎస్ఎస్ ట్యాంక్ వద్ద సర్వేనెంబర్ 339లోని 2 ఎకరాల మున్సిపాలిటీ స్థలాన్ని ముస్లింల స్మశానవాటిక (ఖబరస్థాన్)కు కేటాయించే విషయమై ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ నయీమ్అహమ్మద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుండి 31 వరకు ప్రజలు తమ అభ్యంతరాలను తెలపవచ్చన్నారు. సదరు భూమిని ముస్లింల ఖబరస్థాన్ అభివృద్ధికి కేటాయించాలని జన్నతుల్బకీ ఖబరస్థాన్ వెల్ఫేర్ కమిటీ వారు మున్సిపాలిటీకి దరఖాస్తు చేసుకున్నారన్నారు. మున్సిపాలిటీ చట్టం 1965లోని సెక్షన్ 301 ప్రకారం 2025 ఫిబ్రవరి 22న కౌన్సిల్ తీర్మానించిందని పేర్కొన్నారు. ప్రజల సూచనలు, సలహాలతో పాటు తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో అందచేయాలని కమీషనర్ సూచించారు.

భక్తజన సందోహం మధ్యన ముత్యాలపల్లకిలో శివపార్వతుల ఊరేగింపు

స్వామివారిని మోసుకొస్తున్న గ్రామస్తులు

స్వామివారి ముత్యాలపల్లకి

లేపాక్షి, మార్చి 1 ప్రభాతవార్త

శిల్ప, చిత్రకళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ముత్యాలపల్లకిలో ఊరేగింపు మహోత్సవం భక్తజన సందోహం మధ్యన ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శివనామస్మరణతో ఆలయం నుండి ముత్యాలపల్లకి వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం స్వామివారిని ముత్యాలపల్లకిపై కూర్చుండపెట్టారు. విశేష పూజల అనంతరం ముత్యాలపల్లకి ఆలయ వీధిలో ఊరేగింపు ప్రారంభమైంది. కీలుగుర్రాల నృత్యాలతో ప్రజలను అలరిస్తుండగా ముత్యాల పల్లకి ప్రధాన వీధుల గుండా నంది విగ్రహం వరకు ఊరేగింపుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, వైసిపికి చెందిన పలువురు పాల్గొన్నారు.

శయనోత్సవంతో ముగిసిన లేపాక్షి బ్రహ్మోత్సవాలు

-కన్నులపండువగా సాగిన వసంతోత్సవం

-బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

-వీరభద్రాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, మార్చి 1 ప్రభాతవార్త

వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం శయనోత్సవంతో ముగిశాయి. వీరభద్రాలయం ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం దుర్గాదేవి, వీరభద్రస్వామి, పాపనాశేశ్వరస్వాములకు ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహస్వామి, శ్రీనివాస్కుమార్లు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వసంతోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆగమికులు సునీల్శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు చైర్మన్ రామానందన్కు శాస్త్రోక్తంగా స్నానాలను పూర్తి చేశారు. అనంతరం దుర్గాదేవికి శివపార్వతులకు చక్రస్నానం చేయించారు. వేదమంత్రాల నడుమ స్వామివార్లకు వసంతోత్సవం కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. సునీల్శర్మ వేదమంత్రోచ్చారణల మధ్యన చైర్మన్ రామానందన్ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి దుర్గాదేవి, శివపార్వతుల శయనోత్సవం కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్యన జరిగింది.

కేటియస్ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం

రాయదుర్గం రూరల్, మార్చి 01 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రఘురామమూర్తి

పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం బౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సైన్సులేని మానవ జీవితాన్ని ఊహించలేమని, సైన్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. సర్సివి రామన్ పరిశోధనలను తెలియజేస్తూ రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రసిద్ధి చెందిన సర్సివి రామన్ గొప్పదానికి గుర్తుగా సైన్స్ దినోత్సవం నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలుసుకోవాలనే తృష్ణ పెరగాలని ప్రతి అంశం గూర్చి ప్రశ్నించే అలవాటును చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సైన్స్ విభాగాలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి వారికి ప్రిన్సిపల్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు పరీసా ఫిర్దోస్, కిరణ్జక్కల, జిసిబి ప్రసాద్, దొడ్డ నాగప్ప, ఉమర్ షరీఫ్, విజయ్కుమార్, గురుమూర్తి, దేవదాస్, కోదండరాములు, చంద్రశేఖర్, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కంబదూరు, మార్చి 01, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు కంబదూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీవల్లి మాట్లాడుతూ పరీక్షకు సంబంధించి 188 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 179 మంది హాజరుకాగా 9 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రం వద్ద తాగునీరు , మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు చెప్పారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి పంపమన్నారు.

పుట్టపర్తి మండలంలో వ్యక్తి అనుమానాస్పద మృతి

పుట్టపర్తి రూరల్ మార్చి 01 ప్రభాతవార్త :

పుట్టపర్తి మండలం వీరాంజనేయ పల్లి వద్ద మామిడి తోటలో శనివారం వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్య చేసుకున్నాడా హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేశారా అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివరాల మేరకు బుక్కపట్నం మండలం కొత్తకోటకు చెందిన నగేష్ గత కొంతకాలంగా వెంగళమ్మ చెరువుకు వచ్చి ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడన్నారు. అయితే ఈ మధ్యనే ఆటో అమ్మి ట్రాక్టర్ తెచ్చి జీవనం సాగిస్తుండేవాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలోనే వెంగళమ్మ చెరువుకు సమీపంలో నగేష్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి గొంతు కింద గాయం ఉండడంతో హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుగొండ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

ప్రభుత్వం ప్రకటించిన అత్యంత కరువు మండలంలో

తాగునీటికి సాగునీటికి దుర్భర పరిస్థితి

మొదటిపేజి తరువాయి.... కూలీల వలసలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చీనీ చెట్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది రైతు కొంకా రామన్న చిల్ల కొండయ్య పల్లి :

నాకు తాడిమర్రి తూర్పు చెరువుకు సమీపంలో ఐదు ఎకరాల పొలం ఉంది ఆ పొలంలో మూడు బోర్లు వేయించి 600 చీలిక చెట్లు సాగు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. గతంలో తాడిమర్రి తూర్పు చెరువు పూర్తిస్థాయిలో పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా విడుదల చేసి నీటితో నింపడం వల్ల మూడు బోర్లలో నీరు పుష్కలంగా లభించేవి. కానీ ఇప్పుడు చెరువులో నీరు ఇంకిపోవడం తో మా పొలంలోని బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోయి చీనీ చెట్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది వెంటనే ప్రభుత్వం స్పందించి చెరువుకు నీరు విడుదల చేయాలని కోరుచున్నాము.

కుటుంబ పోషణ కోసం వలస పోవలసి వస్తుంది ఏమో అని భయంగా ఉంది : రైతు ఏ శంకరయ్య బంగారం పేట

తాడిమర్రి తూర్పు చెరువుకు సమీపంలో నాకు ఎనిమిది ఎకరాల పొలం ఉంది ఉంది అందులో ఐదు బోర్లు వేసినాను గతంలో నీటితో కళకళలాడిన చెరువు వలన బోరు బావుల్లో నీరు పుష్కలంగా ఉండడం వలన చీని చెట్లతో పాటు ఇతర పంటలు సాగు చేసే వాడిని ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితితో పాటు తాడిమర్రి తూర్పు చెరువు నీరు విడుదల చేయకపోవడంతో బోరు బావులు ఎండిపోయే పరిస్థితి వచ్చినాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే కుటుంబ పోషణ కోసం వలస పోవలసి వస్తుంది ఏమో అని భయాందోళన చెందుతున్నాను.

తాడిమర్రి తూర్పు చెరువుకు ఏబీఆర్ కుడికాలు ద్వారా నీరు వదిలి రైతుల ఆదుకోండి : రైతు చిలకల రమణారెడ్డి మోదుగులకుంట

నాకు రెండున్నర ఎకరాలు పొలం ఉంది అందులో రెండు బోర్లు వేసి చీని చెట్లు సాగు చేస్తున్నాను. గతంలో చెరువు నింపడం వలన నా బోర్లలో నీళ్లు పుష్కలంగా ఉండేవి. తాడిమర్రి తూర్పు చెరువు నింపడం ద్వారా మా పొలాల్లో ఉన్న బోర్లన్నీ భూగర్భ జలాలు పెరుగుతాయి. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో ప్రభుత్వం అత్యంత కరువు మండలంగా ప్రకటించింది. మా మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా శాశ్వత పరిష్కారం చూపి తాడిమర్రి మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపుతారని ఆశిస్తున్నాము.

ఎస్ఆర్ శంకర్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటులో అక్రమాలు?

మొదటిపేజి తరువాయి.... పెట్టడంతో డీడీకి అనుమానం వచ్చింది. దీంతో ఆ ఐదు సెంటర్ల బిల్లులను డీబీసీడబ్ల్యూవోతో విచారణ చేయించి నివేదిక తెప్పించుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. అయితే డీబీసీడబ్ల్యూవో విచారణలో అక్రమాలు వెలుగులోకి వస్తాయా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

ఆ ఐదు సెంటర్ల బిల్లులపై విచారణ చేస్తాం: బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పది ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటుకు డైరెక్టరేట్ నుండి ప్రతిపాదనలు అడిగారు. డీబీసీడబ్ల్యూవో ద్వారా ఐదు, డీడీ ద్వారా ఐదు సెంటర్ల ప్రతిపాదనలను సంబంధిత వార్డెన్, ఏబీసీడబ్ల్యూవో ద్వారా తెప్పించుకొని పంపించడం జరిగింది. ప్రతిపాదనలు పెట్టిన విధంగానే డైరెక్టరేట్ నుండి డీడీ కార్యాలయానికి నిధులు మంజూరు చేశారు. అయితే డీడీ ప్రతిపాదనలు పంపించిన ఐదు సెంటర్లు ఏర్పాటుకు మొత్తం రూ.3, 49 వేలు మాత్రమే ఖర్చు అయ్యింది. మరొక ఐదు సెంటర్లు ఏర్పాటుకు రూ. 6,97,257లు ఖర్చు అయ్యిందని డీడీ కార్యాలయానికి బిల్లులు పంపించారు. ఆ ఐదు సెంటర్ల బిల్లులపై అనుమానం రావడంతో డీబీసీడబ్ల్యూవోతో విచారణ చేయించి నివేదిక తెప్పించుకొని తదుపరి చర్యలు తీసుకుంటాము.

సూపర్ సిక్స్ అమలు చేసి తీరుతాం

వికలాంగులకు పెన్షన్ అందజేస్తున్న దృశ్యం

మొదటిపేజి తరువాయి.... చేస్తున్నారని కొనియాడారు. రాంపురం పుట్టినిల్లయితే... మాగెచెరువు తనకు మెట్టినిల్లు అని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న ఇండియన్ డిజైన్స్ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి టైలరింగ్ లో

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు 761 మంది విద్యార్థులు గైర్హాజరు - 23 పరీక్షల కేంద్రాల తనిఖీ

హాల్‌టికెట్లు నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థినులు

పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 63 పరీక్షల కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగిన పరీక్షలకు జనరల్ విద్యార్థులు 26428 మందికి గాను 23443 మంది హాజరై మిగిలిన 625 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐవో వెంకటరమణ నాయక్ తెలిపారు. అలాగే ఓకేషనల్ విద్యార్థులు 2360 మందికి గాను 2224 మంది హాజరై మిగిలిన 136 మంది గైర్హాజరయ్యారన్నారు. ఆర్ఐవో ఐదు, డీఈసీ మెంబర్లు నాలుగు, సిట్టింగ్ స్క్వాడ్స్ సభ్యులు 14 పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే కేంద్రాల చుట్టు ప్రక్కల జిరాక్సు సెంటర్లను మూసివేయించారు.

అంతే కాకుండా విద్యార్థులు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేశారు. అవసరమయ్యే మందులతో మెడికల్ సిబ్బంది కూడా సెంటర్ల వద్దనే ఉన్నారు.

ఒక్క నిమిషం నిబంధనతో పరుగులు

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా నో ఎంట్రీ అనే నిబంధన పెట్టడంతో విద్యార్థులు చాలా మంది గంట ముందుగానే పరీక్షల కేంద్రాలను చేరుకున్నారు. మరి కొందరు అయితే దూర ప్రాంతాల్లో నుంచి ప్రయాణం చేసి రావడంతో నిమిషం ఆలస్యం అయితే అనుమతించరు అనే భయంతో కేంద్రాల్లోకి పరుగులు తీశారు.

మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం జరిగాయి. ఈ పరీక్షల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

రేపు ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు

ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన పరీక్షల షెడ్యూల్ ప్రకారంగా ఈనెల3 (సోమవారం) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో తెలిపారు. ఈ పరీక్షలకు 22,960 మంది విద్యార్థులు హాజరుకాబోతున్నట్లు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ ఉంది

- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు

అనంతపురం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ 3 లక్షల 22 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశ పెట్టారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయితీతోపాటు పలు కాలనీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఆయన స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ దారులనడిగి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపుపైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారిలో సంతోషం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు తొండపునాటి రమేష్, టిడిపి నాయకులు భక్తవత్సల నాయుడు, వేలూరు మారుతినాయుడు, ఎస్ఎం బాషా, కొత్తకోట ఖాసిం, ఈడిగ నాగభూషణం, పెద్దన్న, బోయపాటి బాలప్ప, గోపాల్ గౌడ్, కదిరప్ప, రాయల్ మధు, వెంకటరాముడు, బోయ అంజి, జయరామ్‌నాయక్, పోతులయ్య, ఉప్పర ఆది, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిది సంగాతేజశ్విని, బిసి కార్పోరేషన్ డైరెక్టర్లు పరమేష్, పిఎల్ఎన్ మూర్తి, కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర ఇశ సైపుద్దీన్, ఇస్మాయిల్, ఓంకార్‌రెడ్డి, తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ముబారక్

శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్ మొహమ్మద్ వసీం

అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త

సలింషాబాన్ నెల ముగిసిన తర్వాత ప్రారంభమయ్యే రంజాన్ మాసం శనివారం నెలవంకను చూసిన తర్వాత ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లాలోని అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. ముస్లింల అత్యంత ప్రధానమైన మాసం రంజాన్ మాసం అని ఆయన తెలియజేశారు. రంజాన్ మాసం ఉపవాసాలు ప్రేమ దయా కరుణ వంటి ఎన్నో మంచి కార్యాలకు శుభ సూచకమని తెలియజేశారు. ఇతరుల పట్ల దయ ప్రేమ కరుణ కలిగి ఉండాలని తెలియజేశారు. మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గాలతో ముస్లింలు ఈ నెల మొత్తం ఎంతో కఠోరమైన దీక్షతో ఉపవాసాలు ఉండి రంజాన్ మాసాన్ని ఎంతో సంతోషంగా శుభ సంతోషాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉపవాసం ఉండడం పేదల ఆకలి బాధలు తెలిసేందుకు ముస్లింల కోసం ప్రత్యేకంగా ఉపవాస దీక్షలను అల్లాహ్ అందించారని ఆయన ఆదేశాల మేరకు మహమ్మద్ ప్రవక్త సూచించిన సూచనలతో ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలను పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అందరికీ ప్రత్యేకంగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.

నాయీబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

కూడేరు, మార్చి 1 ప్రభాతవార్త

పాలాభిషేకం చేసిన నాయీబ్రాహ్మణులు

కూడేరు మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణులు అనందదాయకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిం చారు. నిన్నటి రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ముక్యమంత్రి ఆధ్వర్యంలో పయ్యావుల కేశవ్ నాయీబ్రాహ్మణులకు ఆదరణ పథకం కింద 450 కోట్లు బడ్జెట్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. 200 యూనిట్లు సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తును ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, ఉరవకొండ పురుషోత్తం, యూత్ ప్రెసిడెంట్ వెంకట్ నంద, రామాంజినేయులు, ప్రసాద్, రాజశేఖర్, సుబ్బరాయులు, సంగమేష్,నాగభూషణం, వెంకటేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన తోట ఓబులేసు

శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జనసేన పార్టీ నాయకులు తోట ఓబులేసు, తోటా రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పంచాయితీ రాజ్‌శాఖకు ప్రత్యేక నిధులు రైతులకు అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య భీమా, విద్యార్థులకు తల్లికి వందనం, మహిళలకు దీపం పథకం, ఇతర పథకాలకు నిధులను కేటాయించడం వ్యవసాయ రంగానికి ఉపయోగపడేలా బడ్జెట్‌లో మంత్రి పయ్యావుల కేశవ్ అధిక నిధులను కేటాయించడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి అర్బన్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన జిల్లా టైలర్స్ అసోషియేషన్ నాయకులు

కేక్ కట్ చేస్తున్న జిల్లా టైలర్స్ అసోషియేషన్ నాయకులు

అనంతపురం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా టైలర్స్ అసోషియేషన్ నాయకులు శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా అనంతపురం అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టైలర్ అసోషియేషన్ అధ్యక్షులు ముత్యాలు వాల్మీకి, తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో దర్జీ వృత్తిని నమ్ముకుని పని చేస్తున్న టైలర్స్‌కు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దగ్గుపాటి రాజా, సుందర్‌కుమార్, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ మూర్తి, పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహా, నాయీబ్రాహ్మణుల కార్పోరేషన్ డైరెక్టర్ కొండా, డైరెక్టర్ పరమేష్, రుద్రంపేట టిడిపి ఉపాధ్యక్షులు వరుణ్‌చౌదరి, అనంతపురం జిల్లా టైలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ముత్యాలు వాల్మీకి, ఈడిగ నాగభూషణం, మైనార్టీ నాయకులు ముక్తియార్, నౌషద్, బాబుల్లా, నాగరాజు,రవి, రామిరెడ్డి, తిరుపతయ్య, అక్కమ్మ, రాధిక తదితర టైలర్లు పాల్గొన్నారు.

ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ భాస్కర్

పాఠశాలలో వసతులను గురించి ఆరాతీస్తున్న ఎంపిడిఓ

శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో శనివారం ప్రైమరీ పాఠశాలను ఎంపిడిఓ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రైమరీ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.

సాకే శైలజానాథ్‌తో కలిసిన వైసిపి నేతలు

సాకే శైలజానాథ్‌తో వైసిపి నేతలు

శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త

మాజీ మంత్రి వైఎస్ఆర్‌సిపి నాయకులు సాకే శైలజానాథ్‌ను జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో మండల పరిధిలోని నాగలగుడ్డం వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ, పెద్దిరెడ్డి, సుబ్బారాయుడు, శరత్, ఆది, ప్రభాకర్, అశోక్, శ్రీనివాసులు, శివ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిస్థితులను వారు మాజీ మంత్రి సాకే శైలజానాథ్ దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే శింగనమల మండలంలో పర్యటించాలని వారు ఆయనను కోరారు.

కందులను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం

రైతు నుంచి కందులను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు

కూడేరు, మార్చి 1 ప్రభాతవార్త

కూడేరు మండలంలో రైతులు ఖరీఫ్ 2024 సీజన్‌లో 3724 హెక్టార్లలో అనగా 9128 ఎకరాల్లో కంది పంటను వర్షాధారంగా సాగు చేశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఒక మోస్తారుగా కురిసిన వర్షాల వల్ల కంది ఎకరానికి 3 నుంచి 5 కి ్వంటాళ్ల దిగుబడి వచ్చింది. దీనికి తోడు రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ శాఖ, ఏపి మార్క్‌ఫెడ్ ద్వారా కంది విత్తన సేకరణ క్వింటాలుకు 7550 మద్దతు ధర ప్రకటించి గత నెలలో సేకరణకు పచ్చజెండా పూపడంతో మండలంలో ఇంత వరకు 420 మంది రైతు సోదరుల నుంచి 4200 క్వింటాళ్లు కందులను సేకరించడం జరిగింది. సుమారుగా 70 శాతం అకౌంట్లకు సొమ్ము జమ చేయడం జరిగింది. ప్రస్తుతం కంది సేకరణలో కూడేరు మండల జిల్లాలో 6 వస్థానంలో ఉందని, ఇంకా కంది రైతులు ఎవరైనా ఉన్నట్లైతే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కూడేరు మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, ఏఇఓ శైలజా తెలియజేశారు.

వైసిపి మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌పై

హోం మినిస్టర్ అనితకి ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు

అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో

హోం మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వైసిపి మాజీ ఎంపి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ ఇటీవల విజయవాడ క్రైం పోలీసులు నోటీసులు అందజేయగా కేసు విషయమై ప్రస్తావించకుండా అసందర్భంగా ఉద్దేశ్యపూర్వకంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌ని ఉద్దేశిస్తూ రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని కూల తోయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వారి నాయకులు కుట్రలు పన్నుతున్నారని నిస్సందేహంగా తేటతెల్లమవుతున్నది. కావున సమాజంలో ప్రజల మధ్య వర్గ విభేదాలు, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే లా మీ మీడియా సమక్షంలో బెదిరించిన వైసిపి మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో శాంతిసౌభ్రాతృత్వాలతో తెలుగు ప్రజలు కలిసి సంతోషంగా జీవనం సాగించేలా పరిస్థితులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు మహిళలు కంఠదేవి, మహేశ్వరి పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు

- అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

అవగాహన కల్పిస్తున్న అసిస్టెట్ కలెక్టర్ వినూత్న

కూడేరు, మార్చి 1 ప్రభాతవార్త

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామ పంచాయితీలో శుక్రవారం ఎస్సీ కాలనీలో సివిల్స్ రైట్స్ డేను అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌర హక్కుల ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులను పొందాలి అని ప్రజలకు తెలియజేశారు. ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రజలకు హక్కుల గురించి అవగాహన కనిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెట్ కలెక్టర్ వినూత్న, కూడేరు ఇన్‌చార్జ్ తహశీల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తహశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్, విఆర్‌ఓలు కుళ్లాయిస్వామి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రామానాయుడు, ప్రభుత్వ అధికారులు గొటుకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

- ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమాలలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప పేర్కొన్నారు. మార్చి 1న మాదిగ అమరవీరుల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల త్యాగాలే వర్గీకరణ

- ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి

నివాళులు అర్పించి మాట్లాడుతున్న స్వతంత్రకుమారి

రాప్తాడు, మార్చి 1 ప్రభాతవార్త

మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ ప్రయోజనాల దృశ్య ఎనలేని పోరాటాలు చేస్తూ జాతి కోసం త్యాగాలు చేసి అమరులైన వర్గీకరణ సాధించడంలో వారు సజీవంగానే ఉంటారని ఆమె తెలిపారు. త్యాగధనులార మీ త్యాగాలను మాదిగ జాతి ఎన్నటికీ మరువదు ఈ పోరాటాల స్ఫూర్తిని ఎన్నటికీ విడవద్దు, వీరుడా నీకు మరణం లేదు జాతి ఉన్నంత కాలం సజీవంగా ఉంటారని జాతి కోసం ప్రాణాలర్పించిన మీ కుటుంబాలకు ఎమ్మార్పిఎస్ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర్యకుమారితోపాటు లక్ష్మినరసింహా, రామాంజి, శేఖర్ పోతులయ్య, నరసింహులు, ఓబులపది తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

మాట్లాడుతున్న కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

సాంకేతిక రంగాలకు సంబంధించి నూతన పరిశోధనల్లో పురోగతి సాధిస్తేనే వైజ్ఞానిక ప్రగతి సాధ్యమని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి అన్నారు. స్థానిక ఎ స్వీ డిగ్రీ, పిజి కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. నూతన పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడం విద్యా సంస్థల ప్రథమ కర్తవ్యమన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశీయంగా యువత శాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షితులయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్, అధ్యాపకులు జూలియస్ ఇసాక్ రాజ్, ఎస్.పురుషోత్తం, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబునగర్‌లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుబాటి

వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం రూరల్, మార్చి 01 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. గతంలో చంద్రబాబు నగర్ వాసులు తమకు వాటర్ ప్లాంట్ కావాలని విజ్ఞప్తి చేయగా దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. ఆయన సొంత నిధులతో కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శనివారం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాషా కు అప్పచెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాటర్ ప్లాంట్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో తాగునీటికి ఎలాంటి సమస్య రానివ్వమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేసిన దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజలు ఎక్కడ నీటిని వృథా చేయకూడదని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత కి స్వాగతం పలికిన శిరిశాల రాంబాబు

హోం శాఖామంత్రి అనితకు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలుకుతున్న శిరిశాల రాంబాబు

అనంతపురం రూరల్, మార్చి 01 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ని నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ని అలెగ్జాండర్ హోటల్ దగ్గర శనివారం అనంతపురం జిల్లా తెలుగు యువత అధికారి ప్రతినిధి శిరిశాల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

శిల్పారామం సుందరీకరణకు కృషి చేస్తాం

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామి నాయుడు

శిల్పారామంలో పర్యటించిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామి నాయుడు

అనంతపురం రూరల్, మార్చి 01 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీలోని శిల్పారామం ను సుందరీకరణ చేయడానికి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ శిల్పారామం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వామి నాయుడు అనంతపురం లోని శిల్పారామం ను శనివారం శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ శిల్పారాము ను శాశ్వత సుందరీకరణకు దశల వారి గా మెరుగుపరచి అభివృద్ధి చేసి సందర్శకులను మరింత ఆకర్షించేలా పచ్చిక బయలను , ఫోటోషూట్ కొరకు మరిన్ని ఫోటోషూట్ అంబియన్స్ లను ఏర్పాటుచేస్తామని, పిల్లల కొరకు ఫన్ ఎక్విప్మెంట్, గేమ్ జోన్స్ మరిన్ని తీసుకువస్తామని తెలిపారు. లైటింగ్ మెరుగుపరిచి మరియు స్పీకర్ లను ఏర్పాటు చేసి చక్కని సంగీతం తో సాయకాలం సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తామని, ప్రతి ఆదివారం సాయంత్రం సాంస్క ృతిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తున్నామని ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

నవభారత్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ పోస్టర్ ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వందకు పైగా సైన్స్ ఎయిడ్స్, వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. ముఖ్యంగా బిందు సేధ్యం, చలనాలు, ప్లాంట్ సెల్, సోలార్ ఎనర్జీ, స్టెప్ ఫార్మింగ్ (కొండలలో వ్యవసాయం), ప్రకృతి వ్యవసాయం, అగ్నిపర్వతం, వివిధరకాల పంటలు, డయాలసిస్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నిట్టూరు కృష్ణవేణి, నిట్టూరు అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి తెదేపా కట్టుబడి ఉంది

వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నార్పల,మార్చి 01 ప్రభాతవార్త

నార్పల మండలం బొందలవాడ గ్రామంలో కొత్తగా మంజూరైన స్పౌస్ పెన్షన్‌ను వైస్ సర్పంచ్ అలం వెంకట నరసా నాయుడు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భర్తను కోల్పోయిన మహిళలకు నెలరోజుల్లోపే పెన్షన్ మంజూరు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల ఉన్న కట్టుబాటుని స్పష్టం చేస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెదేపా ప్రభుత్వం మానవీయ విలువలను పాటిస్తూ,వితంతువుల భవిష్యత్తును కాపాడేందుకు ముందుకు వస్తోందని చెప్పారు.పెన్షన్ అందుకున్న మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శంషాద్ బేగం, డిజిటల్ అసిస్ట

04ATP13_04ATP13.qxd 01-03-2025 PM 11:08 Page 1

దేశంలోనే ఆంధ్రలో అగ్రగామిగా రూ.4 వేల పెన్షన్

-పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న పురం ఎంపి పార్థసారథి

పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపి పార్థసారథి

గోరంట్ల, మార్చి 1 ప్రభాతవార్త

గోరంట్ల మండలం చొండూరువాండ్లపల్లిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం ఎంపి బికె పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ 4 వేల పెన్షన్ అందచేయడం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సిఎం చంద్రబాబునాయుడు సాధారణ పెన్షన్లను 3 వేల నుండి 4 వేలకు దివ్యాంగులకు 3 వేల నుండి 6 వేలకు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి 15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటవతేదీన ఉదయమే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందచేస్తున్నామన్నారు. ఒకటవ తేదీ ఆదివారం అయితే ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం వైద్యం, మార్చి 01 ప్రభాతవార్త

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్టిక్ మల్టీమెంబర్ అప్రాపియేట్ అథారిటీ కమిటీ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం మెరుగైన అమలు కోసం) జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్కాన్ సెంటర్లను పకడ్బందీగా తనిఖీ చేయాలని, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి గర్భస్థ పిండ లింగం నిర్ధారణ నిషేదిత చట్టము , స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే ఈ సమాచారాన్ని ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ద్వారా ప్రజలుతెలియజేయాలని, అటువంటి వారి ఫోన్ నెంబర్లు, చిరునామా గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు పరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియ పరచాలని, ముఖ్యంగా సోషల్ మీడియాని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై ఖఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగనిర్ధారణకోసం ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించినా అట్టివారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డా.దుర్గేష్, డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిపిఆర్ఓ గురుమూర్తి శెట్టి, డెమో త్యాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 2025 స్మార్ట్ కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు

అనంతపురం: మార్చి 1, (ప్రభాత వార్త బ్యూరో)

పివికేకే ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన స్మార్ట్ కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామ్‌నగర్‌లోని స్మార్ట్ కిడ్స్ ప్రీ స్కూల్ ప్రైమరీ స్కూల్ కరెస్పాండెంట్ పల్లె సునీత రెడ్డి ఆధ్వర్యంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ కిడ్స్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి,మాజీ ఆర్ఐఓపల్లెరామకృష్ణారెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు సూపర్‌లను ఎంతో ఆకట్టుకున్నాయి ఈ వేడుకల్లో ప్రథమ ద్వితీయ తృతీయస్థానం సాధించిన చిన్నారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ,పల్లె రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ,స్మార్ట్ కిడ్ పాఠశాల కరస్పాండెంట్ సునీత చేతుల మీదుగా విద్యార్థులు పల్లెవియన్‌రెడ్డి, వన్స్‌రెడ్డి ,ఇతర చిన్నారులకు మెమెంటో అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు.

అనంతపురంలో ఘనంగా ఎస్‌సిటి, ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్

ప్రసంగిస్తున్న డిజిపి

మొదటిపేజి తరువాయి... భాగంగా రాష్ట్ర పోలీసుశాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి శాఖాపరంగా వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందేటట్లు మన ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా మాట్లాడుతూ మీకు మరుపురానిది పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టమని శిక్షణ పూర్తి చేసుకుని సమాజంలోకి అడుగిడుతున్నారని ఈ రోజు ప్రతిజ్ఞ చేసిన విషయాల్లో నిష్పక్షపాతంగా నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేశారన్నారు. ఈ రోజు నుండి పదవీరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలని అంశాలను మరువకూడదన్నారు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడూ మరువకూడదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుండే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిందని ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టం అమలు చేస్తోందని మంచి స్పందన లభిస్తోందన్నారు. 52 శాతం మంది మహిళలు పిటిషనర్లుగా వస్తున్నారంటే పోలీసుశాఖ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగినట్లేనని అవగతమవుతోందన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఆడియో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగుతో సహా నివిధ నేరాలపై నిఘా, ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో రాణించిన ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు రాష్ట్రహోంశాఖమంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రట్రైనింగ్స్ విభాగం ఐజిపి కెవి మోహన్‌రావు, ఏపిఎస్‌పి బెటాలియన్స్ విభాగం ఐజిపి రాజకుమారి, కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్, అనంతపురం జిల్లా ఎస్‌పి జగదీష్, ఎస్‌పిలురత్న, రాధిక,మీనా, తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లెసింధూరరెడ్డి, పిటిసికోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ, పలువురు అదనపు ఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి చేతుల మీదుగా పతకం అందుకుంటున్న దృశ్యం

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం మంత్రి సవిత

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ మార్చి 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు శనివారం పెనుకొండ లో తన క్యాంపు కార్యాలయంలో మండలం లోని గుట్టురు, మునిమడుగు , దుద్దేబండ, వెంకటగిరి పాళ్యం, ఎర్రమంచి పంచాయతీ ల లో ని ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల్లో అత్యధికంగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లు మరియు తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని వినతి పత్రాలు ఇచ్చారు. త్వరలోనే ప్రభుత్వం నుండి మార్గ దర్శకాలు రాబోతున్నాయని అర్హులయిన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరికొన్ని సమస్యలను సంబందిత శాఖల అధికారులకు బదలాయించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .అనధికారిక లేఔట్లు వేస్తే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు కు సూచించారు కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ సంజీవయ్య, ఆర్డీవో ఆనంద్ కుమార్ తహసిల్దార్ శ్రీధర్ఎపీడీవో నరేష్ కృష్ణ పలు శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇసుకను అవసరానికి వాడుకోవాలి

- అమ్మకానికి వాడుకుంటే జైల్లో పెట్టిస్తా..

- ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అగళి, మార్చి 1 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ఇసుకను అవరానికి వాడుకోవాలని ఇళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు ఇతర అవసరాలకు వాడుకోవాలని కానీ అమ్మకానికి వాడుకుంటే కేసులు పెట్టించి జైలులో పెట్టిస్తామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పేర్కొన్నారు. అగళి వ్యాప్తంగా దాదాపు 7 కిలోమీటర్ల మేర సువర్ణముఖి నది ఉందని, అందులో నుంచి పేదలు అవసరానికి ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని అదే ఇసుకను వ్యాపారానికో, కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలతోపాటు పోలీసు కేసులు పెట్టించి జైల్లో కూర్చోబెడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. స్థానిక నాయకులతో ఇదే విషయాన్ని తెలియజేశారు. నియోజకవర్గంలోని నాయకులందరికీ ఈ విషయాన్ని వివరించారు. వీరి వెంట నియోజకవర్గం నాయకులు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ ఎంపిపిలు నరసింహప్ప, బసవరాజు, నాయకులు రాజన్న, కెంచు యాదవ్, జయప్ప, ఫైనాన్స్‌నారాయణప్ప, శ్రీధర్ స్వామి, కోడిపల్లి సర్పంచు నరసింహమూర్తి, రాజ్‌గోపాల్, ఎంపిటిసి సురేష్, కృష్ణారెడ్డి, మంజునాథ్, షౌకతలి, రంగనాథ్, నారాయణ తదితరులు ఉన్నారు.

పోలీసుల సమస్యలపై హోంమంత్రి అనితకు విన్నవించిన పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ మార్చి 01 ప్రభాతవార్త:

పల్లె కుటుంబ సభ్యులతో హోంమంత్రి అనిత

నియోజకవర్గంలో పలు పోలీస్ స్టేషన్ల కు నూతన భవనాలు నిర్మాణాలని, సిబ్బంది కొరత తీర్చాలని హోం మంత్రి అనిత కు శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి విన్నవించారు. శనివారం అనంతపురం పిటిసిలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఎస్సై సిబ్బంది గౌరవ వందనం స్వీకరించడానికి విచ్చేసిన అనిత ను సింధూర రెండు తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తమ నివాసానికి ఆహ్వానించారు. వారి కోరిక మేరకు హోం మంత్రి పల్లె నివాసానికి చేరుకున్నారు. అక్కడ మంత్రికి అధినేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో పాటు పివికే విద్యాసంస్థల సిబ్బంది టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అనితకు పసుపు కుంకుమ చీర సింధూర రెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పోలీసుల సమస్యలు అనిత దృష్టికి తెచ్చారు. సబ్ డివిజన్ లోని ఎస్ఐలకు వాహనాలు లేవని, పలు పోలీస్ స్టేషన్లు భవనాలు సరిగా లేవని నూతన భవనాలు ఏర్పాటుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సిబ్బంది కొరత తీరుస్తామని, నూతన పోలీస్ స్టేషన్ భవనాలకు నిధులు మంజూరు చేస్తామని నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి ఎమ్మెల్యే సింధూర రెడ్డికి హామీ ఇచ్చారు. పల్లె రఘునాథ్ రెడ్డి నివాసం అద్భుతంగా నిర్మించాలని మంత్రి ప్రశంసించారు.

పొద్దు పొడువక ముందే ఫించన్ల పంపిణీ...

ఫించన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ ఉద్యోగిని

డి.హీరేహాళ్, మార్చి 01 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో కలిసి పొద్దు పొడవక ముందే అవ్వ తాతలకు, వికలాంగులకు ఫించన్లు పంపిణీ చేశారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని పేట, కొరిసేగేరి, కోట తదితర ప్రాంతాలతోపాటు ఆయా గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో తెదేపా స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లిరాజు, తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా నాయకులు, సచివాలయ, ఇతర శాఖల ఉద్యోగులతో ఉదయమే ఫించన్లు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని కొరిసేగేరిలో సచివాలయ ఉద్యోగిని చందన, మైనార్టీ ఖాసీంపీర తదితరులతో కలిసి ఇళ్ల వద్దకే వెళ్లి ఫించన్లు సొమ్మును అర్హులకు అందించారు. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది అందించిన అవ్వ తాతలు, వికలాంగుల జాబితా ప్రకారం ఫించన్లు పంచి లబ్దిదారును ఆప్యాయంగా ఫలకరించారు. మండల పరిధిలో 5071 వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మంది ఫించన్దారులు ఉండగా ఒకటవ తేదీ 4884మందికి ఫించన్లు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస్‌నాయక్, పాలనాధికారి బలరాంరావు తెలిపారు. మండలంలో సచివాలయం ఉద్యోగులు, ఆయాశాఖల ఉద్యోగులు, సిబ్బంది ఫించన్లను ఎలా పంపిణీ చేస్తారన్న అంశాన్ని డిఎల్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. కొత్తగా మంజూరైన వితంతు ఫించన్లను అందుకున్న లబ్దిదారులు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

ఫించన్లు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు

అర్హులందరికీ పార్టీలకతీతంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం...

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.

పింఛన్ దారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 01 ప్రభాతవార్త:

వైసిపి ప్రభుత్వంహయాంలో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నవారికిఎక్కువగా వికలాంగుల పింఛన్లు అందాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని సుందరయ్య కాలనీతో పాటు సమీప కాలనీలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధికారులతో కలిసి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందజేస్తూ... ప్రతి నెల ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిఒక్కరికి ఇంటివద్దకే ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచామన్నారు. వైసిపి హయాంలో అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్నవారుకూడా వికలాంగుల పింఛన్లు తీసుకున్నారని అవి నేటికీ కొనసాగుతున్నాయన్నారు. టూ వీలర్లు, కార్లలో తిరిగేవారు కూడా పింఛన్లు అందుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులందరికీ కచ్చితంగా పింఛన్లు అందుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలని దృష్టిలో ఉంచుకుని రూపొందించారన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి పెద్దపీటవేశారన్నారు. రైతులకు, మహిళలకు, బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించారన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని... సంక్షేమ అభివృద్ధి పలాలు చంద్రబాబు ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, మండల కన్వీనర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ మండల కన్వీనర్ జయ కృష్ణ, మండల స్థానిక నాయకులు, మహిళా నాయకురాలు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంపేటలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి01 ప్రభాతవార్త :

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ 3 లక్షల 22వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయతీతో పాటు పలు కాలనీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఆయన స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ దారులనడిగి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపు పైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారిలో సంతోషం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగానే బడ్జెట్ కూడా అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఎక్కువ ప్రాధాన్యమించినట్లు దగ్గుపాటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశ దిశలేని అంకెల గారడి జడ్జెట్ ఇది..!

- సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టేశారు

- విలేఖరులతో డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశ పెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు దశ, దిశ లేదని అంకెల గారడి, అభూత కల్పనలు తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమైందని డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో ఎన్నికల వాగ్దానాలు అమలుకు నిధుల కేటాయింపును పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వమని తొలి బడ్జెట్‌లోనే నిరూపితమైందన్నారు. రాష్ట్రంలోని 54 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయడానికి 11వేల కోట్లు అవసరంకాగా కేవలం 6,300 కోట్లను మాత్రమే కేటాయించారని, కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంటు కోసం రైతులకు నిరీక్షణ తప్పదన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు అల్లాడిపోతుంటే ధరల స్థిరీకరణకు కేవలం 300 కోట్లు మాత్రమే ఇవ్వడం సరైంది కాదన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల కేటాయింపులో కోత విధించారన్న వై.మధుసూదన్‌రెడ్డి రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు 12,600 కోట్లు అవసరంకాగా 9,407 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. దీపం-2 పథకానికి ఏడాదికి 4,500 కోట్లు అవసరంకాగా కేవలం 2,601 కోట్లు కేటాయించారని దీని ద్వారా సగం మంది లబ్దిదారులకు కోత పెట్టనున్నట్లు స్పష్టమైందన్నారు. బడ్జెట్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని, నెలకు 1,500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారని దీని ద్వారా కోటిన్నర మంది మహిళలకు అన్యాయం చేశారన్నారు. 10 లక్షల రూపాయల వరకు ఉచిత రుణాలని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా సంఘాలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతిని నెలకు 3వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో పైసా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం అవివేకమన్నారు. బడ్జెట్‌లో విజన్, విజ్ఞం లేదని కేవలం ఇంద్రజాలం మాత్రమే కనిపించిందని వై.మధుసూదన్‌రెడ్డి విమర్శించారు.

డిజిపిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుతో కలిసి డిజిపితో బేటి

- నియోజకవర్గంలో పోలీసుల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

డిజిపికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు

అనంతపురం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తాతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటి అయ్యారు. ఎస్ఐల పాసింగ్ పరేడ్ ఔట్ కార్యక్రమం సందర్భంగా డీజీపి అనంతపురం వచ్చారు. ఈ నేపథ్యంలో పిటిసిలో డీజీపిని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో కలిసి ఆయన కలిశారు. నియోకవర్గంలో శాంతిభద్రతల సమస్యలతోపాటు పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. పోలీసుల సమస్యలతో పాటు సిబ్బందిని పెంచే అంశంపై ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకెళ్లిన అంశాలపై డీజీపి సానుకూలంగా స్పందించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.